నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 30 డిసెంబర్ 2023 | www.navatelangana.com

పంచాయతీ కార్మికులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ నర్సాపూర్



శివంపేట మండలంలోని దొంతి గ్రామ పంచాయతీలో పని చేస్తున్న పంచాయతీ కార్మికులపై గురువారం రాత్రి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం శివంపేట ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణం కోసం వేసిన ఇసుకను గురువారం రాత్రి దొంతి గ్రామానికి చెందిన కొందరు దొంగతనంగా తీసుకెళ్తుండగా దాన్ని అడ్డుకున్న పంచాయతీ కార్మికులపై దాడి చేయడం సరికాదన్నారు. పంచాయతీ కార్మికులపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు శంకర్, బాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-రామచంద్రాపురం



రాష్ట్రంలోని అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నదని డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3,4 వ వార్డులో ప్రజా పాలన కాంగ్రెస్ అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అధికారులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు చేయూతనిస్తూ అభయస్థం కాంగ్రెస్ గ్యారంటీలను అమలు చేసేం దుకు దరఖాస్తులను పంపిణీ చేస్తున్నదన్నారు. వాటిని అరులైన ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు ప్రజలకు పథకాల పై అవగాహన కల్పిస్తూ దరఖాస్తు విషయంలో సహకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తహసిల్దార్ సంగ్రామ్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మాణిక్యం, ఇన్‌స్పెక్టర్ సంజయ్, కౌన్సిలర్లు ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీల పట్టివేత

నవతెలంగాణ కంది





ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీలను రెవెన్యూ పోలీసులు శుక్రవారం పట్టిచేసిన సంఘటన మండలంలోని బ్యాతోల్, ఎర్దనూర్ శివారుల్లో జరిగింది. పోలీసులు, రెవెన్యూ అధికారుల కథనం ప్రకారం.... మండలంలోని బ్యాతోల్, ఎర్దనూర్ గ్రామ శివారులోని నక్కవాగు పరిసరాల నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న నాలుగు లారీలను శుక్రవారం రెవెన్యూ సిబ్బంది సీజ్ చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కృత్రిమ ఇసుక తయారీ ఫిల్టర్లను కూల్చివేశారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-జోగిపేట



పెండింగ్‌లో ఉన్న రూ.7,792 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. ఆరు ఏండ్లుగా బకాయిలు విడుదల చేయడంలో కాలయాపన చేసిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్ పెంచాలన్నారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌తో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ చదువుతున్న విద్యార్థులకు ఫీజు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. తక్షణమే విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు శేఖర్, రాజు వికాస్, గోపాల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

1న పండరీపూర్ అఖండ భజన కార్యక్రమం

నవతెలంగాణ-సంగారెడ్డి



నూతన సంవత్సర సందర్భంగా వాసవి మాత ఆలయంలో పండరీపూర్ క్షేత్ర భజన మండలి ఆధ్వర్యంలో అఖండ భజన, నిరంతర అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వాసవి మాత ఆలయ కమిటీ చైర్మెన్‌తోపాజి అనంత కిషన్ గుప్తా శుక్రవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలో మొట్టమొదటి సారిగా పండరీపూర్ అఖండ భజన, నిరంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి వాసవి కనక పరమేశ్వరి మాతతో పాటు లక్ష్మీ గణపతి, ఉమా రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలన్నారు. జనవరి 1న ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్య కమంలో ప్రధాన కార్యదర్శి ఈ.రాజు, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు మ్యాడం రాధా కిషన్, నామ భాస్కర్, ప్రసాద్, సంతోష్, శంకర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు చెరకు రైతుల పాదయాత్ర

- సదాశివపేటలో మధ్యాహ్నం భోజనం

- పాదయాత్రకు వివిధ పార్టీల నేతలు సంఘీభావం

నవతెలంగాణ-జహీరాబాద్



చక్కెర పరిశ్రమలను ప్రభుత్వపరంగా కొనుగోలు చేసి.. క్రషింగ్ ప్రారంభించాలని చెరకు రైతులు, కార్మికులు చేపట్టిన పాదయాత్ర 50 కిలోమీటర్లకు చేరుకుంది. జహీరాబాద్ చెరకు రైతులు, కర్మాగార కార్మికులు 'ఛలో హైదరాబాద్' పేరిట ప్రారం భించిన ఈ పాదయాత్ర రెండోజైన శుక్రవారం కూడా కొన సాగింది. ఈ పాదయాత్రలో భాగంగా.. సదాశివపేట పట్టణం లోని వ్యవసాయ క్షేత్ర ప్రభుత్వ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్న భోజనం చేశారు. సంగారెడ్డికి చెందిన రైతు నాయ కులు శ్రీధర్ రెడ్డి బందం, బీజేపీ జహీరాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ రవికుమార్ గౌడ్‌లు ఈ పాదయాత్రలో పాల్గొని రైతులను ఉత్సాహపరిచారు. తెలంగాణ ప్రాంత చక్కెర కర్మాగార రైతుల సమస్యలను అధిష్టానం దష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా చక్కెర కర్మాగారాలు నడిపించే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పాదయాత్రలో రైతులు, కార్మికులతో పాటు రైతు నేత ఢిల్లీ వసంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాల్లో క్లారిటీ లేదు

ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆరోపణ

నవతెలంగాణ-మునిపల్లి



ఆరు గ్యారంటి పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల్లో క్లారిటి లేదని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆరోపించారు. మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామ శివారులో గల శ్రీ సాయిగార్డెన్లో స్థానిక విలేకరుల సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలందరికి అర్థమయ్యేలా క్లారిటిగా ఉండేవని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు అర్థం కాకుండా ఉన్నాయన్నారు. అందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల్లో క్లారిటిగా ఉండేలా ప్రజలకు వివరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అభయహస్తం ఆరు గ్యారంటీల పేరిట ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ప్రజాపాలన పేరుతో గ్రామ సభలలో దరఖాస్తులు తీసుకునే అంశాల్లో ప్రజల్లో తీవ్రగందరగోళం నెలకొన్నదని, కొత్తగా దరఖాస్తు చేసుకునే లబ్దిదారులు అప్లై చేసుకోవాలా ..? లేదంటే లబ్ది పొందుతున్నవారు కూడా అప్లై చేసుకోవాలా..? అనే అంశాలపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడతున్నారన్నారు. దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ గందరగోళం వల్ల దూరప్రాంతాల్లో ఉపాధికోసం వెళ్లిన వారు ఆందోళనతో గ్రామాలకు వస్తున్నారని.. తీరా వచ్చేసరికి కొన్ని గ్రామాల్లో ఇంటికి ఒక దరఖాస్తు మాత్రమే అధికారులు ఇస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి గందరగోళాన్ని క్లియర్ చేసి దీనిపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్, రాయి కోడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అల్లాపూర్ నారాయణ, పార్టీ సీనియర్ నాయకుడు శివశంకర్, సర్పంచులు రమేష్, వీరన్న పాటిల్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గడ్డం భాస్కర్, యువత అధ్యక్షుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- **సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం**
- **సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కే భూపాల్**

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



'దేశంలో మతోన్మాద శక్తులను ఓడించేందుకు వామపక్ష ప్రజాతంత్ర లౌకిక సామాజిక శక్తులు ఏకం కావాలి. మతోన్మాదులను ఓడించడం ద్వారానే రాజ్యాంగం, లౌకిక వాదానికి రక్షణ ఉంటుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. లేనిపక్షంలో సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడమే ఏకైక మార్గం' అని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కె. భూపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన జరిగిందది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూపాల్ మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులు ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తూ కులం, మతాల పేరుతో చిచ్చు పెడుతున్నాయన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలు, సామాజిక శక్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పేదలకు అండగా ఉన్న రాజ్యాంగంపై దాడి చేయడం ద్వారా ప్రజల హక్కులను హరించి వేస్తున్నారన్నారు. ఇలాంటి విధానాలను రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఓడించడం ద్వారా ప్రజల హక్కులు కాపాడబడతాయని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగాన్ని మొత్తం ధ్వంసం చేసి కార్మిక హక్కులను కాలరాశి చట్టాలలో మార్పు తీసుకువస్తూ పెట్టుబడుదారులు కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు నెరవేర్చే విధంగా పాలకులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. రైతులకు దేశంలో రక్షణ లేదని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొవచ్చి రైతాంగానే దివాలా తీసుకువచ్చే విధానాలను చేపడితే దేశవ్యాప్తంగా రైతాంగం సంవత్సరం పాటు పోరాడి సాగు వ్యతిరేక నల్ల చట్టాలు రద్దయే వరకు సమరశీలంగా ఉద్యమించారని గుర్తు చేశారు. ప్రభుత్వ రంగాన్ని మొత్తం చేసి ప్రైవేటీకరణ విధానాలు చేపడుతూ దేశ సంపదను మొత్తం కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేదలపై భారాల మోపుతున్నారని, వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, ఈ హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా ప్రజా సమస్యలను విస్మరిస్తే ఎర్రజెండా నాయకత్వంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

అనేక ఆశలు ఆకాంక్షలతో ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశలను వమ్ము చేయకుండా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులకు పోరాటాలు ఊపిరిని, ప్రజా పోరాటాలు నిర్మించడం ద్వారానే మార్పు సాధ్యమన్నారు. కేవలం ఎర్ర జెండా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, చొప్పరి రవికుమార్, బద్దిపడగ కృష్ణారెడ్డి, అమ్ముల బాల నరసయ్య, బండ కింద అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, నాయకులు రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, రాళ్ల బండి నాగరాజు, జాలీగపు శిరీష, చల్లారపు తిరుపతిరెడ్డి, ఇపకాయల శోభ, తేలు ఇస్తారి, బక్కెల్లి బాలకిషన్, ఎం కనకాచారి, ఆర్. అరవింద్, కొండం సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా బస్టాండ్

- **ఇతర పనులకు వినియోగం** • **పట్టించుకోని ఆర్టీసీ అధికారులు**

నవతెలంగాణ మిరుదొడ్డి

చాలాకాలం నిర్మించిన బస్టాండ్ నేడు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరు కున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో నిర్మించిన బస్టాండ్ నేడు ప్రయాణికులకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదు. బస్టాండ్‌ను పూర్తిగా వినియోగంలోకి తేవాలని ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ నిర్మాణ సక్రమంగా లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు గురవుతు న్నారు. అధికారులు నిర్లక్ష్యం కారణంగా బస్టాండ్ పూర్తిగా శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతోంది. కొద్దిపాటిగా నిర్మించిన భవనంలో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడా నికి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఏళ్ల తరబడి..

సంవత్సరాలు గడుస్తున్నా బస్టాండ్ నిర్మాణం ఎక్కడ వేసిన గొంగడి అనే చందంగా మారింది. రోజూ ఇతర గ్రామాల నుంచి విద్యార్థులు, ప్రయాణికులు మిరుదొడ్డికి రాకపోకలు సాగిస్తున్నారు. చాలా కాలం క్రితం నిర్మించిన బస్టాండ్ వినియోగంలో లేకపో వడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతు న్నారు.



- మద్దెల బాబు

ఇబ్బందులు పడుతున్నాం



బస్టాండ్‌లో కనీస సౌకర్యం లేకపోవడం తో ఇబ్బందులకు గురవుతున్నాం. ఆర్టీసీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవిం చిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బస్టాండ్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

- మద్దెల చెంద్రం



పందుల స్వైర విహారం



బస్టాండ్ శిథిలావస్థలం ఉండడంతో ఆవరణలో పందులు తిరుగుతున్నాయి. విని యోగంలో లేకపోవడంతో బస్టాండ్ ఆవరణ మొత్తం చెత్తాచెదారంలో పేరుకుపోయింది. ఇతరులు వాహనాలు నిలుపుతూ బస్టాండ్‌ను దుర్గంధంగా మారుస్తున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలి.

- గొట్టం కృష్ణ

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ నర్సాపూర్









ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. ప్రజాపాలనలో భాగంగా నర్సాపూర్ పట్టణంలోని 3వ వార్డులో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీ పథకాల అమలు కోసం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు తమ దరఖాస్తులను అందజేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలు త్వరగా నెరవేర్చాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టిన దానికి ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ కమీషనర్ వెంకట్ గోపాల్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, కౌన్సిలర్ ఇష్రాత్ ఫాతిమా సిద్ధికి, నాయకులు దావూద్, రామ్ చందర్, భోగ చంద్రశేఖర్, కుమ్మరి నాగేష్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గుమ్మడిదల : ప్రజల సౌలభ్యం కోసం.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా 'ప్రజా పాలన' కార్యక్రమాన్ని చేపట్టినటప్డి ఆర్డిఓ శ్రీనివాస్ రావు అన్నారు. మండలంలోని వీరన్న గూడెం, బొంతపల్లి గ్రామాల్లో సర్పంచులు పొన్నబోయిన మమత వేణు, ఆలేటి నవీన శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమాలకు డీఆర్డిఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 6 గ్యారంటీలను ప్రజలకు అందిచండం కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరుగుతున్నదన్నారు. ఈ కార్యాచరణకు నాలుగు పేజీల దరఖాస్తు ఫారాన్ని ప్రతీ కుటుంబం పూర్తిచేసి ఇవ్వాలన్నారు. ఎవరికైనా అర్థం కాకుంటే.. హెల్ప్‌డెస్క్ వద్ద కు వచ్చి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ గంగా భవాని, ఎస్సై లక్ష్మారెడ్డి, స్పెషల్ ఆఫీసర్స్ డి శ్రీనివాస్ రావు, ఎంపీటీసీ నాగేందర్ గౌడ్, ఉపసర్పంచ్ ఆలేటి సంజీవరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ రామచంద్రాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలను పకడ్బందీగా అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి సూచించారు. శుక్రవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, నిరక్షరాస్యులకు అవగాహన కల్పించి దరఖాస్తులు నింపడంలో సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, గోవింద్, కుమార్ గౌడ్, ఐలేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం : తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన పోయి.. నేడు ప్రజలకు సుపరిపాలన వచ్చిందని కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. తమది గడీల సర్కార్ కాదు. ప్రజల సర్కార్.. అనునిత్యం ప్రజల కోసం పనిచేసే సర్కార్ అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు ఎస్సీ కాలనీ, 14వ వార్డు వినాయక్ నగర్, 20, 21వ వార్డులు, వెంకట్ రెడ్డినగర్ కాలనీల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాలకు అనిల్ కుమార్‌రెడ్డి హాజరై ప్రజాపాలన ప్రత్యేకతను ప్రజలకు పూసగుచ్చినట్టు వివరించారు. 6 గ్యారెంటీలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్షగా పని చేస్తాయని, ఈ యజ్ఞంలో అర్హులందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వ పథకాలకు 4 కోట్ల తెలంగాణ ప్రజలు యజమానులని అన్నారు. రాబోయే కాలంలో ప్రజలకు పథకాల ద్వారా మరింత చేరువవుతామన్నారు. అదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుల మరియు కార్యకర్తల ధ్యేయమని వ్యాఖ్యానించారు. రాచరిక, రాక్షస, కులాహంకార పాలనను తుంగలో తొక్కి, ఇందిరమ్మ రాజ్య స్థాపనకు నడుం కట్టామన్నారు. కుల,మత,వర్గ,వర్ణాలకు మరియు పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ 6 గ్యారెంటీలు అర్హులందరికీ అందజేస్తామన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందొద్దని.. ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసకోవచ్చు అన్నారు.

అంబేద్కర్ అందరివాడు

డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదు అని.. ఆయన అందరి వాడని డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి అన్నారు. షెడ్యూల్ కులాల అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి వారు 'అంబేద్కర్ జీవితం, ఆశయం, లక్ష్యాల' పై గురువారం రాత్రి సంగారెడ్డి అంబేద్కర్ భవన్‌లో నాటక ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిడి అఖిలేష్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రదర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ అందరివాడు.. కొందరి వాడు కాదు అన్నారు.అంబేద్కర్ కళారూపక ప్రదర్శనను అద్భుతంగా ప్రదర్శించారని కళాకారులకు కితాబు ఇచ్చారు. అంబేద్కర్ బాట అందరికీ అనుసరణీయమన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, న్యాయవాది రామారావులు మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ పూలే ఆశయాలను ముందుకు తీసుకపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ శంకర్, జమారుద్దిన్, ఏఎస్ డబ్ల్యూఓ శంకర్ స్థానిక హెచ్ డబ్ల్యూఓ లు మహేశ్వర్, రమేష్, రవి క్రిష్ణ, నాగేశ్వరరావు, కిరణ్ గార్లు,పిఎస్ఎం నాయకులు నాగభూషణం, దళిత సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంపద ప్రజల సొంతం

- అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావ్

నవతెలంగాణ - మెదక్



తెలంగాణలోని సంపదంతా ప్రజల సొంతమని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెదక్ పట్టణం, మండలం, హావేలిఘనపూర్ మండలాలకు చెందిన లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం స్థాపించడమే ప్రజాపాలన లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ పాలనలో దశాబ్ద కాలంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పరిస్థితి లేదని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం పేదలు కండ్లు కాయలు కాచేలా ఎదురు చూసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. పదేండ్లలో ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదని విమర్శించారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి తమ ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమమే ప్రజాపాలన అని తెలిపారు. అర్హులైన పేదలందరికి ఆరు గ్యారెంటీలు ఇస్తామన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ వివక్ష ప్రదర్శించబోమన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు జీవన్ రావ్, బొజ్జ పవన్, హఫీజ్, మోహన్ గౌడ్, నర్సింగ్ రావ్, మ్యాకల రవి, రాజేందర్ రెడ్డి, మాణిక్యం, పరుశురాం, హరిత తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి కల్వర్టు కింద

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-నార్సింగి



మండలంలోని జాతీయ రహదారి కల్వర్టు కింద మహిళ మృతదేహం లభించిన సంఘటన శుక్రవారం జరిగింది. మండల పరిధిలోని నార్సింగి, వల్లూరు గ్రామాల మధ్య 44వ జాతీయ రహదారి నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే దారిలో గల అటవీ ప్రాంతంలో వల్లూరు నర్సరీ వద్ద గల కల్వర్టు కింద మహిళా మృతదేహం ఉందని స్థానికులు సర్పంచ్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే సర్పంచ్ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న రామాయంపేట సీఐ లక్ష్మీబాబు, నార్సింగి ఎస్ఐ అహ్మద్ మొహియొద్దీన్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. కుళ్లిపోయి అస్తవ్యస్తంగా పడి ఉన్న మహిళ మృతదేహం అవయవాలకు అక్కడే పంచనామా నిర్వహించారు. క్లూస్ టీం సహాయంతో ఆధారాలను సేకరించారు. అనంతరం సీఐ లక్ష్మి బాబు వివరాలను వెల్లడించారు. నార్సింగి-వల్లూరు గ్రామాల మధ్య గల అటవీ ప్రాంతంలో నర్సరీ సమీపంలో గల కల్వర్టు కింద పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో మహిళ మృతదేహం ఉందని సమాచారం అందిందన్నారు. సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా మహిళ మృతదేహం లభ్యమైందన్నారు. మృతురాలు మరణించి నెల రోజులకంటే ఎక్కువ అయి ఉండొచ్చన్నారు. మృతురాలు వేసుకున్న గులాబీ రంగు చీర, అదే రంగు జాకెట్టు, 9 నంబర్ చెప్పులు, కళ్లజోడు, గాజులను సేకరించామన్నారు. మృతురాలి వయస్సు సుమారు 29 నుంచి 35 సంవత్సరాలు, ఎత్తు 5.2 నుంచి 5.4 ఫీట్లు ఉండొచ్చని తెలిపారు. క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించామని, మిస్సింగ్ కేసులు పరిశీలిస్తామని తెలిపారు. మృతురాలి వివరాలు తెలుసుకుంటామన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం ప్రారంభం

నవతెలంగాణ-సదాశివపేట



మండలంలోని మద్దికుంట గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాలు ప్రశాంతతతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయన్నారు. ఆలయ నిర్మాణ పనులను తన చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మద్దికుంట గ్రామ ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలు ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలు, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమీనా అంజుమ్, ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, సొసైటీ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడిల సుధీర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్ష కార్యదర్శులు పెద్ద గొల్ల ఆంజనేయులు, అరిపొద్దీన్, ఎంపీటీసీ అల్లం లలిత, సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'ని బలోపేతం చేస్తాం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే గ్రామీణ ఉపాధిని చట్టాన్ని బలోపేతం చేస్తామని మాజీ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ అన్నారు. నారాయణఖేడ్‌లోని తన నివాసంలో సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ... భూమిలేని కుటుంబాలకు చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 2005లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. అనంతరం ఆ పథకాన్ని పార్లమెంట్లో చట్టం కూడా చేసిందన్నారు. ప్రజలకు కొనుగోలు శక్తిని పెంచే విధంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ చట్టం చేసినట్టు చెప్పారు. కానీ నేడు కేంద్ర బీజేపీ సర్కార్.. ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నదన్నారు. బడ్జెట్‌లో ఉపాధి హామీకి క్రమేపి నిధులు తగ్గిస్తూ వస్తున్నదన్నారు. 2019-20లో రూ.71,002 కోట్ల కే టాయిస్తే.. 2020-21లో రూ.61,500 కోట్లకు పడిపోయిందని, 13శాతం నిధులు తక్కువ చేసిందన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే.. ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి బలోపేతం చేస్తామన్నారు.



బండల మల్లన్న జాతర ఆహ్వాన పత్రికావిష్కరణ

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ గల బండల మల్లన్న జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. జనవరి 6, 7 తేదీలలో జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాల్లో కలెక్టర్







నవతెలంగాణ-జహీరాబాద్, సదాశివపేట, నారాయణఖేడ్‌రూరల్

జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీల్లో, సదాశివపేట మండల పరిధిలోని ఆరూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో, నారాయణఖేడ్ మండలంలోని రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన' కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్ పాల్గొన్నారు. ఆరూర్‌లో సర్పంచ్ నాయి కోటి మధు, ఆర్డీవో రవీందర్ రెడ్డి, ఎంపీడీవో పూజతో కలిసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా ఆరు పథకాలు అమలు కోసం 28వ నుంచి జనవరి 6 వరకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు తప్పకుండా రసీదు అందించాలని సంబంధించిన అధికారులకు సూచించారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. జహీరాబాద్‌లో పలువురు మహిళలు కలెక్టర్ వద్దకు వచ్చి.. తమకు ఫారాలు లభించడం లేదని ఫిర్యాదు చేశారు. దాంతో అధైర్య చెందాల్సిన అవసరం లేదని.. ప్రతీ ఒక్కరికీ ఫారాలు అందుతాయని చెప్పారు. వచ్చే నెల ఆరో తేదీ వరకు సమయం ఉన్నదని ఆందోళన అవసరం లేదని చెప్పారు. ఆరూర్‌లో సర్పంచ్ నాయికోటి మధు మాట్లాడుతూ.. గ్రామంలో నిరుపేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. అంతేకాకుండా గ్రామంలోని 52 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిలో 10 ఎకరాల స్థలాన్ని ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలుగా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జహీరాబాద్‌లో ఆర్డీవో వెంకట్‌రెడ్డి, జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ సుభాష్ రావు, మున్సిపల్ సిబ్బంది స్వర్ణకుమారి, సీఐ రాజు, నారాయణఖేడ్‌లో ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ వెంకట్ రెడ్డి, ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్, జెడ్పీటీసీ రవీందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ పటేల్, సర్పంచ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వివరాలు సమగ్రంగా పొందుపరచాలి

నవతెలంగాణ-జోగిపేట

ప్రజా పరిపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల వివరాలు సమగ్రంగా పొందుపరచాలని కలెక్టర్ ఏ.శరత్ అధికారులకు సూచించారు. దరఖాస్తుల స్వీకరణ కోసం అందోల్‌లోని 5వ వార్డుల్లో ఏర్పాటు చేసిన కౌంటలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత తేదీల్లో లబ్ధిదారులు దరఖాస్తుకు చేసుకోలేకపోతే.. మరుసటి రోజు కూడా దరఖాస్తులు తీసుకొని పొందుపరచాలని సూచించారు. కౌంటర్లలో ఇప్పటి వరకు స్వీకరించిన దరఖాస్తుల వివరాలను కమిషనర్ తిరుపతిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్‌డీఓ పాండు, తహసీల్దార్ అంథోని, వార్డు కౌన్సిలర్ పుర్ర ప్రవీణ సంతోష్, ఏఈ విఠోభ సానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్, సిబ్బంది ఉన్నారు.

రోలర్ స్కేటింగ్‌లో గీతం విద్యార్థిని ప్రతిభ



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌కు చెందిన బీ.ఏ. సైకాలజీ మూడో ఏడాది విద్యార్థిని రియా సబూ.. రోలర్ స్కేటింగ్‌లో ప్రతిభ చాటి ఒక బంగారు, రెండు రజత పతకాలను గెలుచుకుంది. ఇటీవల చెన్నయ్‌లో నిర్వహించిన 61వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన ఆమె.. అత్యుత్తమ ప్రదర్శనను చాటి అటు తెలంగాణ రాష్ట్రానికి, ఇటు గీతం విశ్వవిద్యాలయానికి కీర్తిని తెచ్చిపెట్టింది. రియా అసాధారణ విజయాన్ని హ్యుమానిటీస్ డైరెక్టర్, స్పోర్ట్స్ డైరెక్టర్లతో పాటు విశ్వవిద్యాలయ ఉన్నతాధి కారులు, పలువురు అధ్యాపకులు, తోటి విద్యార్థులు ప్రశంసించడమే గాక, ఆమెను ప్రత్యేకంగా అభినందిం చారు. రియా సాధించిన విజయం తోటి విద్యార్థులను, వారు ఎంచుకున్న రంగాలలో రాణించడానికి ప్రేరేపిస్తోందని గీతం క్రీడా విభాగం అధికారులు వ్యాఖ్యానించారు.

పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలనే 'ప్రజాపాలన'

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



నిస్సహాయులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్న ముఖ్య ఉద్దేశంతోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రజా పాలన' కార్యక్రమం ప్రారంభించిందని పార్టీ నాయకులు జెట్టింగ్ శివసాయి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డ్ వినాయకనగర్ కాలనీలో శుక్రవారం రెండోరోజు జరిగిన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఆందోల్ జర్నలిస్టుల వినతి

నవతెలంగాణ-జోగిపేట



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో కల్పించిన ఉచిత ప్రయాణ సౌకర్యం లాగానే.. జర్నలిస్టులకు కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను అందోల్ జర్నలిస్టులు కోరారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మంత్రి స్వగృహంలో అందోల్ ప్రెస్‌క్లబ్ (రిజిస్టర్ 1012/2023) అధ్యక్షులు ఆకుల రాంబాబు ఆధ్వర్యంలో కార్యవర్గం సభ్యులు ఆయన్ను కలిసి జర్నలిస్టుల సమస్య పరిష్కారం కోసం వినతిపత్రాన్ని అందజేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. జోగిపేట ఎంపీపీ కార్యాలయ ఆవరణలో నిర్మించిన అందోల్ ప్రెస్‌క్లబ్ భవనంలో అదనపు సౌకర్యాల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు హెల్త్‌కార్డుల ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. అంతకు ముందు నూతనంగా ఏర్పాటైన ఆందోల్ ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆందో ల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల రాంబాబు, గౌరవ అధ్యక్షులు, పి.సంతోష్, ప్రధాన కార్యదర్శి కట్టెల సంజీవ్ కుమార్, కోశాధికారి గడ్డమీది సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు చాపల సత్యం, జాయింట్ సెక్రెటరీలు ఉమా శంకర్, సందీప్ కుమార్, మెట్టు రమేష్, ప్రచార కార్యదర్శి నర్సింలు, సెక్రెటరీ అశోక్ కుమార్, సభ్యులు శ్రీశైలం, రమేష్, రాజు, షాహిద్, శివచరణ్, నగేష్, శ్రీకాంత్, గోవర్ధన్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ప్రయివేటు ఆసుపత్రి సీజ్

- జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి గాయత్రి దేవి

నవతెలంగాణ-కంది



నిబంధనలు ఉల్లంఘించడంతో మండల కేంద్రంలోని శ్రీ ధన్వంతరి ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి శుక్రవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సదరు ఆసుపత్రిలో పర్యవేక్షణకు వెళ్లగా.. రోగులకు అవసరం లేకున్నా డాక్టర్ జె. గజానన్ వివిధ రకాల పరీక్షలు చేస్తున్నట్టు గమనించామన్నారు. హల్లోపతి వైద్యం చేయకూడదని ఇది వరకే ఆయనకు హెచ్చరించినా.. హల్లోపతి వైద్యం చేస్తున్నా డన్నారు. విద్యార్హత లేని వారిని నర్సులుగా నియమిం చుకొని రోగులకు వైద్యం చేయిస్తున్నాడన్నారు. రోగుల ప్రాణాలతో ఈ ఆసుపత్రి చెలగాటం ఆడుతున్నదని గుర్తించి.. వెంటనే సీజ్ చేశామన్నారు. ఎవరూ కూడా అర్హత లేని వారిని సిబ్బందిగా నియమించుకోవద్దన్నారు. అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంగారెడ్డిజిల్లాలో ఇప్పటివరకు అనుమతులు తీసుకోకుండా ఉన్న హల్లోపతిక్, ఆయుష్ ఆసుపత్రులు, క్లినిక్‌లు వచ్చేనెల 10తారీఖ్ లోపు ధరఖాస్తు చేసుకోవాలని.. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు.

'కేసీఆర్ పథకాలు.. పేదలకు వరాలు'



నవతెలంగాణ-జిన్నారం

మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు.. నిరుపేదలకు వరాలు అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వర్షానికి ఇల్లు కూలిన బాధితులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రూ.25 లక్షల చెక్కులు, గతంలో కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన 30 మంది బాధితులకు రూ.96 వేల నష్టపరిహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళి కాబద్ధంగా కార్యక్రమాలు చేపడుతున్నావ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ రవీందర్ గౌడ్, బొల్లారం మున్సిపల్ చైర్మన్ కొలను రోజా బాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు వి చంద్రారెడ్డి, బొల్లారం హనుమంత్ రెడ్డి,బీఆర్ ఎస్ రాష్ట్ర నేత వెంకటేశం గౌడ్ , ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్,జిన్నారం సర్పంచ్ అంతిరెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం తాసిల్దార్ రవికుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జహీరాబాద్ అభివృద్ధికి ఫరీదోద్దీన్ కృషి ఎనలేనిది



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ అభివృద్ధికి మాజీ మంత్రి కీర్తిశేషులు మహమ్మద్ ఫరీదోద్దీన్ చేసిన కృషి ఎనలేనిదని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. శుక్రవారం ఫరీదోద్దీన్ రెండో వర్ధంతి సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమిటీ వైద్య శాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ ఎదుట అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జహీరాబాద్‌తో పాటు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా సేవలందించి ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడికక్కడ కనిపిస్తున్నా యన్నారు. ప్రధానంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆయన చేపట్టిన కార్యక్రమాలు నేటికీ కనబడుతున్నాయన్నారు. ఆయన కృషి కారణంగానే జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాల 100 పడకల వైద్యశాలగా మారిందని.. అలాగే ఎంసీహెచ్ భవనం కూడా మాజీ మంత్రి హరీశ్‌రావు కృషితో నిర్మాణం సాగుతున్నదన్నారు. ఆయన చూపెట్టిన బాటలో తాము, తమ పార్టీ కార్యకర్తలు ఎల్లవేళల కొనసాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తనయుడు, మాజీ డీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నరోత్తం, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు అల్లాడి నర్సింలు, మహంకాళి శుభాష్ గుప్తా, మహమ్మద్ తంజీం, ముత్యాల లావణ్య చందు, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నామ రవికిరణ్, అబ్దుల్లా, మోతీరాం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మరింత చేరువగా డీసీసీబీ సేవలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.2.40 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-పటాన్‌చెరు



వ్యవసాయాన్ని జీవనాధారంగా బతుకున్న రైతులకు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డీసీసీబీ) మరింత చేరువ కావాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. పటాన్‌చెరు పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణలో రూ.2కోట్ల 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న దుకాణాల సముదాయ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులతో పాటు చిరు వ్యాపారులకు, సంస్థలకు వివిధ పథకాల ద్వారా రుణాలు అందించడంలో డీసీసీబీ ముందంజలో ఉందన్నారు. ఎప్పటికప్పుడు బ్యాంకు ద్వారా అందిస్తున్న రుణాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయా లని కోరారు. త్వరితగతిన దుకాణాల సముదాయం నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను కోరారు. బ్యాంకు అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి, డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలనకు దరఖాస్తుల వెల్లువ

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ఖాజిపల్లి, శివనగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీడీవో రాములు, తహసీల్దార్ రవి కుమార్‌ల బృందాలు రెండోరోజున శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ డీఎల్‌పీఓ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. దరఖాస్తు ఫారాలు అందరికీ అందేలా అందుబాటులో ఉన్నా యని ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. కాగా రెండోరోజు కాజిపల్లిలో 385, శివానగర్లో 186 దరఖాస్తులు వచ్చినట్టు ఎంపీడీవో రాములు, తహసీల్దార్ రవికుమార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, డీఎల్‌పీఓ సతీష్ రెడ్డి, సర్పంచులు రేఖ కృష్ణ, చిట్ల సత్యనారాయణ, ఎంపీటీసీలు ఆకుల భార్గవ్, బత్తుల సంతోషి మహేష్, ప్రజా పాలన ఇన్చార్జ్ అధికారులు మండల వ్యవసాయ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్, ఎంపీఓ సంతోష్, ఐకెపిసిసి బేబీ, పంచాయతీ సెక్రటరీలు శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఝరాసంగం : మండలంలోని మాచ్నూర్, బర్దిపూర్, వనంపల్లి, భోజ్యానాయక్ తండ గ్రామాలలో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించారు. లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకునేందుకు అధికారు లు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. బర్దిపూర్ గ్రామంలో నిర్వహి ంచిన ప్రజా పాలన కార్యక్రమాన్ని జహీరా బాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట్ రెడ్డి పరిశీలించి పలు అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజు, తహసిల్దార్ సంజీవరావు, ఎంపీడీవో సుజాత, ఎంపీ ఓ లక్ష్మయ్య, ఆర్ ఐ రామారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొండాపూర్ : మండల పరిధిలోని కొండాపూర్, అలియాబాద్, మునిదేవునిపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మధులత మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రజాపాలన కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యే క కౌంటర్లు ఏర్పాటు చేసి స్త్రీలకు, పురుషులకు వేరువేరుగా క్యూ లైన్లను చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనోజ్ రెడ్డి, తాసిల్దార్ అనిత, నరసింహారెడ్డి, ఆయా సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

- విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి
- జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ సతీష్ కుమార్ అన్నారు. జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్న తనం నుంచే క్రమశిక్షణతో చదివితే.. భవిష్యత్‌లో అత్యున్నతమైన శిఖరాలకు చేరుకుం టారన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల ప్రతిభ ముందే గుర్తించి వారిని ఆ దిశగా అడుగులు వేయించాలన్నారు. ఈ జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో అత్యుత్తమ విద్యను అందించడమే కాకుండా క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతకు ముందు విద్యార్థులు ఉపాధ్యా యులు జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ సహ వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ స్మిత భోగరాజు, వైస్ ప్రిన్సిపాల్ నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం జరిపేదెన్నడూ?

- ఈనెల 3న జరగాల్సి ఉండగా.. నేటికీ జరగని దుస్థితి
- నెల ముగుస్తున్నా స్పందించని జిల్లా అధికారులు
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి



అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని సంగారెడ్డిలో ఎప్పుడు జరుపుతారు? డిసెంబర్ నెల ముగుస్తున్నా ఇక్కడి అధికారులు ఎందుకు కాలయాపన చేస్తున్నారని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏం.అడివయ్య, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి గోపాల్ ప్రశ్నించారు. సంగారెడ్డిలో శుక్రవారం వారు మాట్లాడుతూ.. డిసెంబర్ 3న ప్రపంచ వికలాంగుల దినోత్సవం జరగాల్సి ఉండగా.. నెల ముగుస్తున్నా సంగారెడ్డి జిల్లాలో ఎందు కు జరపడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వికలాంగుల దినోత్సవం ఉత్సవాలు జరుగుతుంటే.. సంగారెడ్డిలో మాత్రం ఆ దిశగా చర్యలు లేవన్నారు. డిసెంబర్ 19 వికలాంగులకు ఆటల పోటీలు నిర్వహించినప్పటికీ.. వికలాంగుల దినోత్సవం మాత్రం ఎందుకు జరపడం లేదో అర్థం కావడం లేదన్నారు. డిసెంబర్ 3న వికలాంగులంతా ఎంతో ఉత్సాహంగా ఉత్సవాలు జరుపుతారని అధికారులకు తెలియదా అని దుయ్యబట్టారు. ఏడాదికి ఒక్కరోజు వికలాంగుల దినోత్సవం జరుపడానికి అధికారులకు సమయం దొరకడం లేదా అని ప్రశ్నించారు. తక్షణమే సంగారెడ్డి జిల్లాలో వికలాంగుల దినోత్సవం ఉత్సవాలను నిర్వహించేందుకు తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగయ్య, సహాయ కార్యదర్శి యం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

- ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ డివిజన్ కార్యదర్శి రాజేష్
- ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-జహీరాబాద్





తెలంగాణలోని విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జహీరాబాద్ ఏరియా కార్యదర్శి రాజేష్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాస్టర్ మైండ్ కళాశాలలో స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను రాజేష్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1970లో కేరళ రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఏర్పడిందని.. అప్పటినుండి ఇప్పటివరకు గత 54 ఏండ్లుగా విద్యారంగ పరిరక్షణకు నిరంతరం పోరాడుతున్నదన్నారు. విద్యార్థులను ఏకం చేసి విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడాన్ని ఎస్ఎఫ్ఐ తన భుజస్కందాల మీద వేసుకుందన్నారు. దేశంలో విద్యార్థులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్ఎఫ్ఐ తన గళాన్ని, కలాన్ని ఈ నియంతృత్వ ప్రభుత్వాల మీద ఎత్తి చూపుతున్నదన్నారు. దేశంలో సమానత్వాన్ని సాధించడం కోసం కూడా ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతున్నన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాఘవేంద్ర, రాహుల్, పృథ్వీరాజ్, తలహ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కంగ్టి : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎస్ఎఫ్ఐ మండలాధ్యక్షులు మిదిదొడ్డి పవన్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక విద్యార్థి ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఏర్పడిన ఈ 54 ఏండ్ల కాలంలో విద్యారంగం కోసం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గణేష్, సచిన్, రాజు, కార్తిక్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు జిన్నారంలో ప్రజా పాలన

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నేడు(శనివారం) చేపట్టనున్నట్లు జిన్నారం గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలనకు సంబంధించిన దరఖాస్తులను గ్రామసభల ద్వారా దరఖాస్తుదారుల నుంచి స్వీకరిస్తామన్నారు. దరఖాస్తులు అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో కూడా మూడవరోజు ప్రజా పాలనలో భాగంగా అధికారులు గ్రామ సభలు నిర్వహించనున్నారు.

దరఖాస్తు పత్రాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-జహీరాబాద్

అభయహస్తం దరఖాస్తు ఫారాలను జిరాక్స్ కేంద్రాలు, ఇతర దుకాణాల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ డి.సుభాష్‌రావు ఓ ప్రకటనలో హెచ్చరించారు. దరఖాస్తు ఫారాలను వార్డు అధికారులు గడపగడపకు వచ్చి ఇస్తారన్నారు. ఎవరైనా బయట విక్రయించినట్టు తమ దృష్టికి వస్తే ఆయా దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని లైన్స్ క్లబ్ భవనం వద్ద లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని లైన్స్‌క్లబ్ అధ్యక్షులు అశోక్ కుమార్ తెలిపారు. ఈ వారం హైదరాబాద్‌కు చెందిన టీఎస్-ఎస్‌పిడిసిఎల్ ఉద్యోగి డి.గిరి సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని లైన్స్ క్లబ్ అధ్యక్షులు అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి డిగ్రీ కళాశాల లెక్చరర్లు దస్తగిరి, హరి ప్రసాద్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభయ హస్తంను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ నగరం నిజాం పేట్ జడ్చర్ గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ గోవిందు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెల్లరేషన్ కార్డు లేని వారు తెల్ల పేపర్‌పై దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ కుమార్, ఎంపీడీవో జగదీష్ చారి, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ గౌడ్, విద్యుత్ ఏఈ గణేష్ , అగ్రికల్చర్ ఆఫీసర్ సతీష్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, సర్వేయర్ ప్రశాంత్, సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు, ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, అంగన్వాడి టీచర్లు అరుణ శ్రీ, దుర్గేశ్వరి, మణెమ్మ , ఎంఎల్‌హెచ్‌పి సంధ్య, ఏఎన్ఎం అనురాధ, బాలమణి, సుగుణమ్మ, ఆశా వర్కర్లు బండారి అనిత, కొమ్మట బాలమణి, బండారి లక్ష్మి వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలను రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలి

కాంగ్రెస్ పార్టీ కొల్చారం మండల శాఖ అధ్యక్షులు మల్లేశం గౌడ్



నవతెలంగాణ-కొల్చారం

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలను రెచ్చగొట్టే విధంగా బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా శుక్రవారం కిష్టాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం క్షేత్రస్థాయిలోకి అధికారులను పంపి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై రెచ్చగొట్టేలా మాట్లాడడం సరికాదన్నారు. ఆరు గ్యారంటీల అమలకు ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చిందని, ప్రస్తుతం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా త్వరలో అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టే మాటలను ప్రజలు నమ్మవద్దని, ప్రజలందరూ ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సా గౌడ్, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరాముని అక్షింతల కలశాల శోభాయాత్ర

ఆదర్శమూర్తి శ్రీరాముని బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలి
ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ బోల నాగభూషణం



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

అయోధ్య శ్రీరాముని అక్షింతల కలశాల ఊరేగింపు యాత్ర పెద్ద శంకరంపేటలో శుక్రవారం అంగరంగ వైభవంగా కొనసాగింది. పెద్దశంకరంపేటలోని విఠలేశ్వర మందిరం నుంచి రామాలయం వరకు శ్రీరాముని అయోధ్య కలశాలను ఊరేగింపుగా భక్తులు తీసుకువెళ్లి రామాలయంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ బోల నాగభూషణం మాట్లాడుతూ కుటుంబ విలువలను కాపాడిన శ్రీరాముని బాటలో పయనించి రామరాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకొని అన్నదమ్ములు, కుటుంబాలు మంచి మార్గంలో పయనించాలన్నారు. ప్రతి ఒక్కరి గుండెల్లో శ్రీరాముడిని శ్రీరామ మందిరాన్ని ఆవిష్కరించుకొని సనాతన ధర్మం కోసం పాటు పడాలన్నారు. పెద్దశంకరంపేట మండల పరిధిలోని అన్ని గ్రామాలకు అయోధ్య రాముని అక్షింతలను వితరణ చేశామన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి అక్షింతలు కరపత్రం, అయోధ్య ఆలయ పత్రాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పేట రామాలయ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు, కోశాధికారి కందుకూరి రవీందర్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీటీసీలు దత్తు, వీణ, సుభాష్ గౌడ్, మండల బీజేపీ అధ్యక్షులు కోణం విట్టల్ , గ్రామ పెద్దలు అన్నారం సత్యనారాయణ, సర్వేశ్వర్ భుగుడాల సాయిలు, నర్సింలు చారి, సుధీర్, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర పేట బాధ్యులు జైహింద్ రెడ్డి, సీతారామారావు, వీరప్ప, రవి వర్మ, సతీష్ గౌడ్, సర్వేశ్వర్ , కృష్ణమూర్తి, మధు విశ్వేశ్వర్, సంతోష్ కుమార్, శైలేష్, ఆయా గ్రామాల యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయంతో పాటు వ్యాపారాలు చేయాలి

మహిళా రైతులకు సూక్ష్మ పోషకాల పంపిణీ



నవతెలంగాణ-చేగుంట

మహిళ రైతులు వ్యవసాయమే కాకుండా ఇతర వ్యాపారాలు చేయాలని సెహగల్ ఫౌండేషన్ సౌత్ ఇండియా ప్రతినిధి శృచి సింగ్ పేర్కొన్నారు. చేగుంట మండలం బోనాల గ్రామంలో శుక్రవారం సెహగల్ ఫౌండేషన్ మహిళా రైతు సంఘ సభ్యులకు సూక్ష్మ పోషకాలను పంపిణీ చేశారు. ఈ కార్యకమానికి ముఖ్యఅతిథిగా సెహగల్ ఫౌండేషన్ సౌత్ ఇండియా ప్రతినిధి శృచి సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళ రైతులతో వారు మాట్లాడుతూ సెహగల్ ఫౌండేషన్ చేస్తున్న కార్యకమాల ముఖ్య ఉద్దేశాలు వివరించారు. మహిళలు వ్యవసాయమే కాకుండా ఇతర వ్యాపారాలను చేయాలని, మహిళా రైతులు మంచి ఆలోచనలతో ముందుకొస్తే తాము తగిన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. తరువాత మట్టి పరీక్షలలో సూచించిన పోషకవిలువల ఆధారంగా మహిళా రైతు సంఘ సభ్యులకు సూక్ష్మ పోషకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సెహెగల్ ఫౌండేషన్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ లీడ్ మారుతి మాట్లాడుతూ గ్రామంలో చేసే కార్యక్రమాలన్నీ హైటెక్ సీడ్ కంపెనీ వారి ఆర్థిక సహాయంతో చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెహగల్ ఫౌండేషన్ సునిల్, ప్రోగ్రామ్ లీడ్ వేమనారాయణ, వెంకట్, శ్రవణ్, యల్ఆర్‌పిలు, గ్రామ మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి

గ్రామపంచాయతీ ఈవోకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-వెల్దుర్తి



మెదక్ జిల్లాను సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌లో కలపాలని నిరుద్యోగులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఈవో బలరాం రెడ్డికి నిరుద్యోగ యువత పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది జిల్లాలతో ఉన్న రాష్ట్రాన్ని 33 జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. హైదరాబాద్ జోన్‌లో ఉన్న మెదక్‌ను సిరిసిల్ల జోన్‌లో వేయడం ఉద్యోగాల భర్తీ బదిలీల ప్రక్రియ, విద్యాబోధనలో వెనుకబడి పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగాలు భర్తీ చేయడం బదిలీలకు సంబంధించిన ప్రక్రియ 33 జిల్లాలను జోన్లు మల్టీ జోన్లుగా విభజన చేయడం జరిగిందన్నారు. దీంట్లో భాగంగానే ఏడు జోన్లు రెండు మల్టీ జోన్లుగా విభజించారు. జోన్ల వారీగా పరిగణలోనికి తీసుకొని సిరిసిల్ల జోన్‌లో మెదక్‌ను కలపడం వలన మెదక్ లో ఉన్న ఉద్యోగులు విద్యార్థులు, నిరుద్యోగులు భారీగా నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత గణేష్, రమేష్, సంతోష్ కుమార్, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పర్యటన

నవ తెలంగాణ-మద్దూరు

మండలంలోని గ్రాగ్రామాలలో శనివారం నిర్వహించనున్న గ్రాగ్రామ సభలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారనిఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి తెలిపారు. శుకక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ మద్దూరు, దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి, సలాక్ పూర్, గ్రామాలలో శనివారం నిర్వహించనున్న ప్రజా పాలన గ్రామసభలకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ప్రజాపాలన గ్రామసభలకు ఎమ్మెల్యే హాజరవుతున్నందున బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కృష్ణారెడ్డి కోరారు.

ఉచిత విద్య, ఉపాధి కల్పించాలి

- జనవరి 12న ఛలో పార్లమెంట్
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్



నవతెలంగాణ-మెదక్

ఉచిత విద్య, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ జనవరి 12వ తేదిన చేపట్టనున్న ఛలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ కోరారు. ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో శుక్రవారం జనవరి 12న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో పార్లమెంట్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. దేశంలో విద్యారంగాన్ని కాపాడుకునేందుకు అందరికీ ఉచిత విద్యా, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ జనవరి 12వ తేదీన చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 3 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నారని, ఈ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యా సంస్థలకు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందన్నారు. సంవత్సరానికి 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానన్న కేంద్ర ప్రభుత్వ హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, జరిమానాలు విధిస్తున్నారనీ, ప్రశ్నించే గొంతుకలను నిర్బంధించే చర్యలు ప్రజాస్వామ్యంలో ఉండరాదన్నారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో నిరసన తెలిపితే రూ.20 వేల జరిమానా విధిస్తామని వైస్ ఛాన్సర్ సర్క్యులర్ జారీ చేయడం అప్రజాస్వామికమన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా ఎన్టిఏ ద్వారా అన్ని రకాల జాతీయ స్థాయి పోటీ పరీక్షలను కేంద్రమే నిర్వహించాలని చూస్తుందన్నారు. జాతీయస్థాయి పోటీ పరీక్షలన్నీ ఎన్టిఏ నిర్వహించడం ద్వారా అధికార కేంద్రీకృతమై తమిళనాడులో జాతీయస్థాయి మెడికల్ ఎంట్రన్స్ టెస్ట్‌లో అవకతవకలు జరిగిన మాదిరిగా ఇతర పోటీ పరీక్షల్లో జరిగే అవకాశం ఉందన్నారు. ఎన్టిఏ అనే ఒకే గొడుగు కింద జాతీయస్థాయి పోటీ పరీక్షలు అన్నీ నిర్వహించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ బిసి విద్యార్థులకు ఇచ్చే జాతీయస్థాయి ఫెలోషిప్‌లు కోత విధిస్తున్నారన్నారు. ఈ కారణం చేతనే జాతీయ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. అందరికీ ఉచిత విద్య, అందరికీ ఉపాధి కల్పించాలని చేపట్టబోయే చలో పార్లమెంట్ కార్యక్రమానికి ప్రజాస్వామిక వాదులు అందరూ మద్దతు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి అజయ్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ నాయకులు రవి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అవినీతి లేని పాలన అందిస్తాం

- కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రోహిత్

నవతెలంగాణ-పాపన్నపేట

తెలంగాణలో అవినీతి లేని పాలనను అందించేందుకు ప్రజాపాలనను తీసుకువచ్చామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని 46 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ ఎవరికైనా ఏ కష్టం వచ్చినా కుటుంబ సభ్యుడిలా ముందుంటానని భరోసా కల్పించారు. గత ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు పరుస్తామన్నారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఎలాంటి అపోహలకు గురికాకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలన్నారు. ఎంపీపీ చందనారెడ్డి, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్, నాయకులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్, శ్రీకాంతప్ప, నరేందర్ గౌడ్, నిట్టలక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లలో నిర్లక్ష్యం

షాది ముబారక్ చెక్కుల పంపిణీలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎమ్మెల్యే రోహిత్ రావ్ కార్యక్రమానికి వచ్చిన మండల నాయకులు కల్యాణ లక్ష్మి చెక్కులు, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసినంత సేపు బయట వేచి ఉన్నారు. తహసీల్దార్ నిర్లక్ష్యం మూలంగాని కార్యక్రమం బయట వేచి ఉన్నామని నాయకులు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులకు గురై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-వెల్దుర్తి



చేసిన అప్పులు తీర్చలేక ఆర్థిక ఇబ్బందులకు గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలో మన్నె వారి జలాల్పూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. మన్నె వారి జలాల్పూర్ గ్రామానికి చెందిన బ్యాగరి శ్రీశైలం (40) పంట చేతికి రాక చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై 20వ తేదిన పురుగుల మందు సేవించి అస్వస్థతకు గురయ్యాడు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం శ్రీశైలం మృతి చెందినట్లు తెలిపారు. శుక్రవారం మృతుని భార్య బ్యాగరి సరిత చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుసూదన్ గౌడ్ తెలిపారు. మృతుడికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నట్లు తెలిపారు.

విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలి



నవతెలంగాణ-చేగుంట

విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలని ఎబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి ప్రశాంత్ కోరారు. మండల కేంద్రంలో శుకక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండారి ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల విద్యార్థులకు సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. బస్సులు సమయానికి రాక కళాశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. విద్యార్థులు కళాశాల నుంచి తిరిగి ఇంటికి వెళ్లడానికి దాదాపు రాత్రి 9 గంటల సమయం పడుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కళాశాల విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సాయి, వంశీ, భరత్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

- ఎంపీపీ మంజుల, కొల్చారం ఎంపీపీ, జడ్పిటిసి మేఘాల

నవతెలంగాణ-కొల్చారం



ఆరు గ్యారంటీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి నిరుపేద ప్రజలను ఆదుకోవాలని ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పిటిసి సభ్యురాలు ముత్యంగారి మేఘమాల సంతోష్‌లు కోరారు. శుక్రవారం మండలంలోని కిష్టాపూర్, ఏటిగడ్డ మాదాపూర్, కోనాపూర్, కొంగోడ్ గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, సర్వేలు దరఖాస్తుల పేరుతో ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి కాలయాపన చేస్తుందన్నారు. అర్హులైన రైతులందరికీ రైతుబంధు, రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు విష్ణువర్ధన్ రెడ్డి, గోదావరి, మంజుల సత్యనారాయణ, రమేష్, గోదావరి పాల్గొన్నారు.

ప్రజలకు చేరువవుతున్న ప్రభుత్వ పథకాలు

- జిల్లా సివిల్ సప్లై మండల ప్రత్యేక అధికారి హరికృష్ణ

నవతెలంగాణ-వెల్దుర్తి





ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయాలని సంకల్పంతో అభయహస్తం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా సివిల్ సప్లై మండల ప్రత్యేక అధికారి హరికృష్ణ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలో బండ పోసాని పల్లి ఏదులపల్లి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఆయా పథకాలకు సంబంధించిన వివరాలు నమోదు చేసి దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్ గౌడ్, సర్పంచ్‌లు, అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే





నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే రోహిత్‌కుమార్ పంపిణీ చేశారు. పలువురు ఎమ్మెల్యే రోహిత్‌రావును శాలువాతో సన్మానించారు. మండలంలోని లబ్దిదారులకు సర్పంచుల సమక్షంలో ఎమ్మెల్యే రోహిత్ చెక్కులను పంపిణీ చేశారు. నార్లాపూర్ సర్పంచ్ సర్పంచుల పోరం అధ్యక్షులు అమరసేనారెడ్డి, నిజాంపేట జెడ్పిటిసి, ఎంపీపీ సిద్ద రాములు మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బా హాస్టల్, జూనియర్ కాలేజ్, బస్టాండ్, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ కార్యాలయాలకు భవనాలను మంజూరు చేయించి నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ నిజాంపేట మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. అందరిని కుటుంబ సభ్యులుగా చూసుకుంటానన్నారు. ఏ ఆపద వచ్చినా ఆపదలో ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ కుమార్, ఆర్ఐ గంగాధర్ గౌడ్, నిజాంపేట సర్పంచ్ అనూష లక్ష్మీనరసింహులు, ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, నిజాంపేట మాజీ సర్పంచ్ వడ్ల తిరుమలయ్య, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారుతి, ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అందే స్వామి, ఆకుల బాలయ్య , చంద్రం, చల్మేటి నరేందర్, పంజా బాబు, అజయ్, మహేష్, శ్రీకాంత్ గౌడ్, మహేష్ గౌడ్, వెంకటాపూర్ మధుసూదన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

గ్రామాలలో కొనసాగుతున్న ప్రజాపాలన

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం మండల పరిధిలోని బూరుగుపల్లి, బుజరాన్ పల్లి, టింకటి, గ్రామాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల వద్ద నుంచి గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీఓ రఫిక్ ఉన్నిసా, డిటి శ్రీనివాస్, ఆర్ఐ శరణప్ప, ఎంపీటీసీ కోణం అనిత విట్టల్, సర్పంచ్‌లు సరిత మల్లేష్ , బూదే మ్మ విట్టల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ మాజీ అధ్యక్షులు పాఠశాల ఉపాధ్యాయులు వలబోజు సత్యనారాయణ సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వలబోజు సత్యనారాయణ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బూరుగు పల్లి గ్రామంలో విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి,లయన్ ఎల్లం రాజు,అజయ్, నాగెంద్రం, అర్జున్, శ్రీనివాస్ రెడ్డి,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామ మందిర నిర్మాణం చరిత్రాత్మకం



నవతెలంగాణ-గజ్వేల్

అయోధ్య రామ మందిర నిర్మాణం చరిత్రాత్మకమని అయోధ్య ట్రస్ట్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేష్ బాబు అన్నారు. గజ్వేల్ శ్రీ కృష్ణాలయంలో శుక్రవారం అయోధ్య ట్రస్ట్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ 500 సంవత్సరాల కోరిక అయోధ్యలో రామాలయ నిర్మాణం పూర్తి కావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. జనవరి 22న అయోధ్య శ్రీరామ జన్మభూమిలో జరగబోయే శ్రీ బాల రాముని నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా పండుగ జరుపుకోవాలన్నారు. జనవరి ఒకటి నుండి 15వ తారీకు వరకు ప్రతి గ్రామంలో ఇంటింటికి అయోధ్య పూజిత అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ప్రతి ఒక్క హిందువు పాల్గొనాలని జనవరి 22 రోజున ప్రతి గ్రామంలో దేవాలయాల్లో పూజలు, భజనలు నిర్వహించాలని, శ్రీరామ నామ జపాన్ని స్మరిస్తూ సాయంత్రం ప్రతి ఇంట్లో 5 దీపాలు వెలిగించి ప్రార్థించాలని అన్నారు.

పదేండ్ల ప్రభుత్వంలో ప్రజలకేమీ రాలేదు

నేడు మర్కుక్‌లో ప్రజాపాలన గ్రామసభ



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఆరు పథకాల కోసం నేడు మర్కుక్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు అధికారులకు కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు స్వీకరిస్తామన్నారు. ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోవడానికి నిర్దిష్ట కాల పరిమితి లేదని, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి దరఖాస్తు చేర్చుకోవచ్చున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భారతమ్మపంచాయతీ కార్యదర్శి మౌన, గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులున్నారు.

పేదింటి ఆడబిడ్డకు పుస్తె మట్టెల అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన చెక్కలి సుజాత కూతురు చెక్కలి ప్రత్యూష వివాహానికి మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ శుక్రవారం పుస్తె మట్టెలు అందజేశారు. కార్యక్రమం లో నాయకులు జుట్టు సుధాకర్, మేకల శ్రీనివాస్, నేల యాదగిరి, రమేష్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోండి



నవ తెలంగాణ- గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు పథకాలు ప్రజలందరూ వినియోగించుకోవాలని కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అందరికీ అందే విధంగా దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. వచ్చేనెల ఆరో తారీకు వరకు దరఖాస్తులు ఇవ్వొచ్చన్నారు. శనివారం కొడకండ్ల గ్రామంలో ప్రజా పరిపాలన కార్యక్రమం ఉందన్నారు. గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

గురుకులం ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఐదో తరగతి 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జిల్లా సమన్వయ అధికారి బి. అశోక్ బాబు తెలిపారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థి తప్పనిసరిగా నాలుగో తరగతి 2023-24లో చదువుతూ ఉండాలని, ప్రవేశాలకు అన్ని కులాల వారు అర్హులే అని తెలిపారు. ఎంపిక విధానం ప్రవేశ పరీక్ష మెరిట్ లిస్ట్ ఆధారంగా, రిజర్వేషన్ ప్రకారంగా జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్షలలో మూడు, నాలుగు తరగతులలో తెలుగు, ఇంగ్లీష్, గణితం, మెంటల్ ఎబిలిటీ, పరిసరాల విజ్ఞానం అంశాల నుండి ప్రశ్నలు ఆబ్జెక్టివ్ టైప్ రూపంలో వంద మార్కులకు గాను రెండు గంటలు పరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్షకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు.

గజ్వేల్ దక్కిన రాష్ట్రస్థాయి పీఠం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణానికి చెందిన సుదీర్ఘ జర్నలిస్టు సంఘంలో అనుభవం ఉన్న కాజా విరహత్ అలీ శుక్రవారం ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నికయ్యారు. టియుడబ్ల్యూజే అధ్యక్ష పదవికి తెలంగాణ రాష్ట్రంలో ఒకే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో టీయూడబ్ల్యూజే జాతీయ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అమర్ తదితరులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా అతడు ఎన్నికయ్యారు. విరహత్ అలీ గజ్వేల్ మట్టి బిడ్డ రాష్ట్రస్థాయికి ఎదిగారు. గజ్వేల్ తాలూకా కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లాకు 30 సంవత్సరాలుగా అవిశ్రాంత సేవలు అందించిన ఘనత విరహత్‌కు దక్కిందని పలువురు ప్రజలు శుక్రవారం సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. స్వయంగా ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. గజ్వేల్ మండలం ఆంధ్రభూమి రిపోర్టర్గా పనిచేస్తూ 20 సంవత్సరాలుగా అందులో పనిచేసి ఆ తర్వాత సీనియర్ పాత్రికేయులు రామచంద్రరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెచ్ఎంటిలో అసిస్టెంట్ న్యూస్ ఎడిటర్ గా చేరి ప్రత్యేకంగా అనేక కార్యక్రమాలను తీసుకొని ప్రజా ఆకర్షణ పొందారు. పల్లె పాటలు పల్లె కళాకారులను పరిచయం చేస్తూ జానపద గేయాలు హెచ్ఎంటి ద్వారా అనేక మందిని పరిచయం చేశారు. టీయూడబ్ల్యూజే యూనియన్‌లో కీలకపాత్ర పోషిస్తూ జాతీయ, అంతర్జాతీయ పాత్రికేయులతో సంబంధాలు ఏర్పాటు చేసుకుంటూ అంచెలంచెలుగా ఎదిగారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ భవనాలు ఏర్పాటు చేయడంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గజ్వేల్ పర్యటనకు వచ్చినప్పుడు వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనే తొలి ప్రెస్ క్లబ్‌ను గజ్వేల్‌లో ఏర్పాటు చేసి మిగతా ప్రాంతాలకు స్ఫూర్తిగా నిలిచారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేశారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, సంగారెడ్డి, మెదక్, రామాయంపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, నర్సాపూర్, పటాన్ చెరువు తదితర ప్రాంతాల్లో జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలు సాగించారు. నిర్బంధ సమయంలో అనేకమంది విలేకరులకు వెన్నంటూ నిలిచిన వ్యక్తుల్లో విరహత్ ఒకరు కావడం గజ్వేల్ ప్రాంత ప్రజల జర్నలిస్టుల అదృష్టంగా భావిస్తున్నారు. జర్నలిస్టుల సమస్యలే కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సదస్సులు, సభలు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకు దక్కిందని స్థానికులు పేర్కొన్నారు. ఆయన ఎన్నిక పై గజ్వేల్‌లో సంబరాలు నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి శుక్రవారం భారీ ఎత్తున జర్నలిస్టులు హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌కు తరలి వెళ్లారు. అన్ని ప్రాంతాల నుండి జర్నలిస్టు వెళ్లి విరహత్‌ను ఘనంగా సన్మానించారు.



నవతెలంగాణ-బెజ్జంకి

గతంలో నిరుపేదలు ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయారని, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కనీసం రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటివి ప్రజలకేమీ రాలేదని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని గుగ్గిల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సీతా లక్ష్మి అధ్వర్యంలో ప్రజాపాలన గ్రామ సభ ఏర్పాటు చేశారు. ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి, ఎంపీడీఓ దమ్మని రాము కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాస్తులను సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్వీకరించారు. అనంతరం మాజీ మండలాధ్యక్షుడు చెప్యాల శ్రీనివాస్, గ్రామాధ్యక్షుడు తిప్పరవేణి బాబు,నాయకుడు బోయిని ప్రశాంత్ పలువురు నాయకులు ఎమ్మెల్యే సత్యనారాయణను గజమాలతో సత్కరించారు. పార్టీ తలపాగ పెట్టి శాలువా కప్పి ఘనంగా సన్మనించారు. ఎంపీటీసీ కొమిరే మల్లేశం, ఉప సర్పంచ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలి

గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని ఎంపీటీసీ కొమిరే మల్లేశం, గ్రామస్తులు ఎమ్మెల్యే కవ్వంపల్లికి విజ్ఞప్తి చేశారు. ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి అనుమతులు గత ప్రభుత్వం మంజూరు చేసిందని, పరిశ్రమ నిర్మాణం వల్ల గ్రామస్తులకు కలిగే ప్రయోజనాలు, దుష్ప్రయోజనాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసిన అనంతరం చర్యలు తీసుకుందామని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, గ్రామస్తులు సంయమనం పాటించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రజాపాలనలో భాగంగా అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి, బొగ్గులోని బండ గ్రామాలలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్ద దరఖాస్తులను స్వీకరించారు. త్రీ టౌన్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సమ్మిరెడ్డి, త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్ ,విద్యుత్ శాఖ ఏఈ కనకరాజు, పిఏసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, ఉపసర్పంచ్ సంతోష్, సర్పంచ్ మాధవీలత, ఏపిఎం చంద్రం, ఐసిడిఎస్ సూపర్వైజర్ మహాలక్ష్మి, స్థానిక నాయకులు భైరి రాజు, చింతల కుమార్, జేపీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-నంగునూరు

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి, కొండంరాజ్‌పల్లి, గట్లమల్యాల గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాల దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో నంగునూరు మండల మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాల అమలు కోసం ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్, తహశీల్దార్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న వారి నుంచి శుక్రవారం నంగునూరు గ్రామపంచాయతీలో దరఖాస్తులను స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల్లో ఉద్యమకారులకు ప్రభుత్వం ఇంటి స్థలం ఇస్తామనే హామీ మేరకు దరఖాస్తులు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నమోదైన ఎఫ్ఐఆర్ కాపీల వివరాలను సైతం అందజేసినట్లు బీఆర్ఎస్ నాయకుడు చింతల కిష్టయ్య తెలిపారు. పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ప్రజా పాలన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

ప్రజల వద్దకే ప్రభుత్వం- ఇదే ప్రజా పాలన ఉద్దేశమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం నంగునూరు మండలంలోని గట్లమల్యాల, కొండంరాజ్ పల్లి, తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి





గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజునే ఆరు గ్యారంటీల ఫైలుపై తొలి సంతకాన్ని చేసి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్,నాయకులు గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్,దాసరి కిషన్,కుసుంభ రాజేశం,లక్ష్మణ్,రాజు, అనీల్, శ్రీకాంత్, మోతేకాని కనకయ్య, జనార్దన్, మహేష్, వెంకటేష్,కొల్పుల బాలకిషన్, తడ్కపల్లి సుధాకర్, గడ్డం కరుణాకర్, ముక్క సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ తెలిపారు. మండల పరిధిలోని నాగపురి,గుర్జకుంట గ్రామాలలో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వర్ రావు, సర్పంచ్‌లు బండమీది సంతోషి-కరుణాకర్,పుర్మ మమత-రాంరెడ్డి,ఇంచార్జి ఎంపీడీవో మహబూబ్, మండల స్పెషల్ ఆఫీసర్ ఓబులేష్, విద్యుత్ శాఖ ఏఈ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ కొండపాక

ప్రజా పాలనలో భాగంగా అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా సజావుగా స్వీకరించాలని గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడలో గ్రామ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్‌తో కలిసి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. బందారంలో కార్యక్రమాన్ని ఆర్డీఓ పరిశీలించారు. మండలంలోని దర్గా, విశ్వనాథపల్లి గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తు సేకరించారు. కుకునూరుపల్లి మండలంలో చిన్న కిస్టాపూర్, రాయవరం గ్రామాల్లో ఆరోగ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమాల్లో రవీంద్ర నగర్ విశ్వనాథపల్లి సర్పంచ్ లింగారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, ఎంపీడీవో రామ్ రెడ్డి ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ విద్యుత్ శాఖ సత్యం తదితరులున్నారు.



అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించాలి

నవతెలంగాణ-మర్కుక్

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇప్పల గూడెం, భావనందపూర్, వరదరాజపూర్, శివార్ వెంకటాపూర్, గ్రామ పంచాయతీలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ కౌసల్యా దేవి, సర్పంచులు ప్రసన్న సుధాకర్ రెడ్డి, ప్రవీణ్, నాగరాజు, మంజుల నర్సింలుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,తహశీల్దార్ చంద్రశేఖర రావు,ఎస్ఐ శంకర్, వ్యవసాయాధికారి నాగేందర్ రెడ్డి,ఏఈ సుధీర్,ఈసీ రాజు, ఏపిఎం కిరణ్,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నర్సింలు, జగన్, గ్రామపంచాయతీ కార్యదర్శులు సిద్దేశ్వర్,రాజశేఖర్ రెడ్డి, నీలిమ,ఉప సర్పంచ్ రాజు, బీఆర్ఎస్ పార్టీ



యూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, ఆయా శాఖల అధికారులు గ్రామస్థులు తదితరులున్నారు.

ఏఐటీయూసీ విజయంపై సంబరాలు

నవతెలంగాణ-చేర్యాల

సింగరేణిలో ఏఐటీయూసీ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర బీఓసీ కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ కార్మికుల పక్షాన పోరాడే కార్మిక సంఘానికే సింగరేణి కార్మికులు పట్టం కట్టారన్నారు. సింగరేణిలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న యూనియన్లను తిరస్కరించి, ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌ను గెలిపించినందుకు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరం కార్మికుల పక్షాన నిలబడుతుందన్నారు.



ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నరసింహ చారి, పొన్నబోయిన మమత, వానరాశి ఉప్పలమ్మ, బండారి సిద్దయ్య, గూడెపు సుదర్శన్, కర్రె అంజనేయులు, తిగుళ్ల కనకయ్య, చిగుళ్ల నరేష్, ఎగుర్ల ఎల్లయ్య, వానరాశి నరసింహులు, కళ్లెం రాములు, సిరిగిరి ముత్తిలింగం, సిరిగిరి రాజు, టి. శ్రీనివాస్, కె.ప్రసాద్,కుమార్ పాల్గొన్నారు.

అయోధ్య రామునికి కోటి 16 లక్షల లిఖిత రామనామాలు

నవతెలంగాణ-గజ్వేల్

అయోధ్య రామ మందిర నిర్మాణంలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్టకు అయోధ్య ట్రస్ట్‌వారికి కోటి 16లక్షల లిఖిత రామ నామాలను శుక్రవారం రామాలయంలో ప్రత్యేక పూజలు జరిపి అందజేశారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ అందజేశారు.

సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షుడు రామకోటి



రామరాజు, అయోధ్య ట్రస్టు జిల్లా అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు, కృష్ణాలయం అధ్యక్షులు ఎలగందుల రామచంద్ర, ఉప్పల వెంకటేశం, దూబకుంట మైత్రాములు, అత్తెల్లి లక్ష్మయ్య, అంతునూరి శివకుమార్, ఉప్పల మధు, దొంతుల దశరథం, ధార రాంచంద్రం, బండి శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్, నేతి నాగేంద్రం, వేములవాడ కనకాచారి, తదితరులు పాల్గొన్నారు.

గట్లమల్యాలకు చేరిన అయోధ్య అక్షింతలు



నవతెలంగాణ-నంగునూరు

అయోధ్యలో జనవరి 22న రామ మందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో శుక్రవారం నంగునూరు మండలంలోని గట్ల మల్యాల గ్రామానికి అయోధ్య అక్షింతలు చేరాయి. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో దేవాలయానికి తరలించారు. అనంతరం రామ భక్తుడు జీవన్ రెడ్డి మాట్లాడుతూ భక్తుల జనవరి 22న అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం అనంతరం తలంబ్రాలను కుటుంబ సభ్యులు అక్షింతలుగా వేసుకొని శ్రీరాముని ఆశీస్సులు పొందాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా విరహత్ అలీ



నవ తెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు జాతీయ యువజన సంఘాల ప్రధాన కార్యదర్శి దేశ బోయిన నర్సింలు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మూడు దశబ్దాల నిర్విరామ పోరాటం జెర్నలిజానికి అండగా.. సామాజిక చైతన్యమే మార్గంగా ముందుకు సాగుతూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గజ్వేల్ ప్రాంతానికి చెందిన శ్రీ విరహత్ అలీ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. మునుముందు మరెన్నో ఉన్నంతపదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

పొట్లపల్లి గీత కార్మిక సంఘం అధ్యక్షులుగా చంద్రయ్యగౌడ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పొట్లపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన గీత కార్మికుల సంఘం సొసైటీ ఎన్నికల్లో సంఘం అధ్యక్షులుగా మార్క చంద్రయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులుగా రంగు తిరుపతిగౌడ్, డైరెక్టర్లుగా మార్క రాజమౌళిగౌడ్, చెప్పాల మల్లయ్యగౌడ్, బత్తిని ఎల్లయ్య గౌడ్, రంగు రాజయ్య గౌడ్ ఎన్నికయ్యారు. బండి శ్రీనివాస్ గౌడ్, మార్క రాజేష్ గౌడ్, రంగు సంపత్ గౌడ్, ఎన్నికల అధికారిగా సిహెచ్ గౌతమ్ వ్యవహరించారు.

31న పల్లివేట-పంబా అరట్టు



నవతెలంగాణ-సిద్దిపేట

31న పల్లివేట-పంబా అరట్టు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, శోభయాత్రకు పోలీసులు సహకారం అందించాలని గురుస్వామి సముద్రాల రమేష్ కోరారు. శుక్రవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో శోభాయాత్రకు అనుమతించాలని వినతి పత్రం అందించారు. గత 9 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామివారిని అంబారిపై అంగరంగ వైభవంగా ఊరేగింపుగా, మహిళలు మంగళహారతులతో, కన్నెస్వాములు కన్నెహారతులతో శోభాయాత్ర ఉంటుందని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి కోమటి చెరువు వరకు శోభయాత్ర ఉంటుందని, అందరూ పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. కోమటి చెరువు వద్ద అభిషేకం అనంతరం భిక్ష (అన్నప్రసాద) ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రాములు, గట్టు శ్రీనివాస్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



నవ తెలంగాణ-సిద్దిపేట

బతుకు తెరువు గురించి ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన 35 మంది కూలీలకు సోలాపూర్ చెద్దర్లను అందజేసినట్లు ఇంటర్ నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మ రాములు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వలస కూలీలకు చలి నుంచి రక్షణ కొరకు అలయన్స్ , మిత్ర క్లబ్ గౌరవ అధ్యక్షులు గందె ఈశ్వర్ చరణ్ దాతృత్వంతో చెద్దర్లను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంశెట్టి కైలాసం , కోశాధికారి ఏలూరు ప్రభాకర్, జిల్లా గవర్నర్ సోమ వనజ, మాజి గవర్నర్ ఆంతయ్య, వైస్ గవర్నర్ సోమశివకుమార్, క్యాబినెట్ కోశాధికారి కొండ వెంకటేశం, జోన్ చైర్మన్ ధనుంజయ, క్లబ్ సభ్యులు చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సమర్థవంతంగా నిర్వహించాలి







నవ తెలంగాణ- గజ్వేల్

ప్రజా పాలన కార్యక్రమం సమర్థవంతంగా చిత్తశుద్ధితో నిర్వహించాలని జిల్లా నోడల్ ఆఫీసర్ సంగీత సత్యనారాయణ ఐఏఎస్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పలు ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకుంటున్న జాగ్రత్తలు ఇతర విషయాలను ఆమె పరిశీలించారు. రెండవ రోజు విజయవంతంగా ప్రజాపాలన కొనసాగుతుందని ఆమె చెప్పారు. ప్రజలకు కావలసిన ప్రజా పాలన దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. జనవరి 6 వరకు జరిగే ఈ కార్యక్రమం అధికారులు సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని చెప్పారు. ఐదు గ్యారెంటీలకు సంబంధించి ప్రజలకు వివరించి వారికి కావాల్సిన పత్రాలను అందజేయాలని, తిరిగి దరఖాస్తు చేసుకునే ముందు క్షుణంగా పరిశీలించి రిజిస్ట్రేషన్‌లో నోటు చేసుకోవాలన్నారు. దరఖాస్తుపై ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విద్యాధర్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిన ప్రజాపాలన ఐదు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి భారీగా స్పందన వస్తోందని అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. శుక్రవారం గుబ్బడి, జనగాం, అంతకపేట, చౌటపల్లి గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వంద రోజుల్లో 6 గ్యారంటీలు పూర్తి చేస్తామన్న హామీ నెల రోజుల్లోనే నెరవేర్చుకోవడం ఆనందదాయకమన్నారు. ప్రజలు ఎలాంటి పైరవీలను నమ్మకుండా డైరెక్ట్ గా గ్రామపంచాయతీ వద్ద మీకు ఏ పథకం కావాలో దానికి అర్జీ పెట్టుకోవాలని తెలియజేశారు. నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ఈ ఆరు గారెంటీలు వర్తిస్తాయని హామీ ఇచ్చారు. ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దాము, సింగిల్ విండో వైస్ చెర్మన్ ఎగిడి ఐలయ్య డైరెక్టర్ బండి కుమార్, గుడాటిపల్లి సర్పంచ్ బద్దం రాజిరెడ్డి, అక్కన్నపేట సర్పంచ్ సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, మేక రమేష్, వల్లపు పరశురాం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

ప్రజలందరు ఆరు గ్యారంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తుక్కా పూర్ గ్రామంలో సర్పంచ్ చిక్కుడు చంద్రం ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు కోసం దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్,తహసీల్దార్ శ్రీకాంత్,ఉప సర్పంచ్ లింగాల శ్రీలత స్వామి,వార్డ్ సభ్యులు బోయిని మురళి, బోయిని బాలరాజ్,చెరుకు రేణు క లక్ష్మ రెడ్డి,అంగన్వాడీ టీచర్స్,ఆశా కార్యకర్తలు, గ్రామ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- రాయపోల్

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనతోనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడానికి అభయ హస్తం ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి శ్రీకారం చుట్టిందని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలంలోని మంతుర్ గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీలు అమలుకు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని డిసెంబర్ 28 నుంచే ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజా పాలనను కోరుకుని, ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చినట్టుగానే ప్రమాణ స్వీకారం రోజునే అభయహస్తం ఆరు గ్యారంటీల ఫైలుపై తొలి సంతకాన్ని చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన 48 గంటల్లోనే తెలంగాణ ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులైన వారందరికీ రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10 లక్షల వైద్య సాయం గ్యారంటీలను అమలు చేసి చరిత్ర సృష్టించిందన్నారు. అదే సంకల్పంతో మిగిలిన గ్యారంటీలను అమలు చేయడానికి ప్రజా పాలన కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. చివరి వరుసలో ఉన్న పేదవారికి కూడా సంక్షేమ పథకాలు అందినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ పథకాలు ఇంటింటికీ అందేవిధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ దివ్య, మంతూర్ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పట్నం యాదగిరి, యూత్ విభాగం అధ్యక్షులు దయాకర్, నాయకులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయడం జరుగుతుందని తహసీల్దార్ గోవర్ధన్, ఎంపీడీవో రాజిరెడ్డిలు తెలిపారు. శుక్రవారం మిరుదొడ్డి మండలంలోని కాసులాబాద్, అల్వాల, మల్లుపల్లి గ్రామాల్లో ఆరు గ్యారంటీలపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలకు అందే విధంగా దరఖాస్తులు అందించిన వారికి వెంటనే రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తును అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సాయిలు, జెడ్పీటీసీ లక్ష్మీ లింగం, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్‌లు కిష్టయ్య, తుమ్మల బాలరాజు, లక్ష్మీ యాదగిరి, సిద్ధి భారతి భూపతి గౌడ్, ఆర్ఐ కొండల్ రెడ్డి, రాజకుమార్ సూపరింటెండెంట్ నారాయణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత కోరారు. శుక్రవారం పట్టణంలోని 3, 4, 16, 17వ వార్డులలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఆరు గ్యారంటీల దరఖాస్తులు స్వీకరణ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ ఎం రాజశేఖర్, చైర్మన్ రజిత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత, జనగామ రత్నమాల, వల్లపు రాజు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మీర్జాపూర్‌లో ప్రజా పాలన

హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్, తిమ్మాపూర్, ఉమ్మపూర్ , బల్లి నాయక్ తండా గ్రామంలో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీపీ లకావత్ మానస, తహసీల్దార్ రవీందర్ రెడ్డి ప్రారంభించారు. గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరాల లతా మహేందర్, ఎంపీఓ సత్యనారాయణ, సీడీపీఓ జయమ్మ, ఏఈఓ కాశ బోయిన విజయ్, పంచాయతీ కార్యదర్శి శారద వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొముురవెల్లి

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి దరఖాస్తులను అధికారులు తీసుకున్నారు. శుక్రవారం మండలంలోని గౌరయపల్లి, మర్రి ముచ్చాలా గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తలారి కీర్తన, సర్పంచులు సద్ది కృష్ణారెడ్డి, బోడిగం పద్మ, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఆర్ఐ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, గ్రామ పంచాయితీ సెక్రటరీలు రవీందర్, కరుణాకర్, పలు శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-తొగుట

ఆరు గ్యారంటీల అమలు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంకట్రావు పేట, పెద్ద మసాన్ పల్లి గ్రామాలలో ఆరు గ్యారంటీ పథకాల అమలుకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం అమలు చేసేందుకు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తుందన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంబించిందని తెలిపారు. ప్రజా పాలనను కోరుకుని, ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చినట్టుగానే, ప్రమాణ స్వీకారం రోజునే అభయహస్తం ఆరు గ్యారంటీల ఫైలుపై తొలి సంతకం చేశారన్నారు. ప్రభుత్వం కొలువుదీరిన 48 గంటల్లోనే తెలంగాణ ఆడ బిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులైన వారందరికీ రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వైద్య సాయంతో గ్యారంటీలను అమలు చేసి చరిత్ర సృష్టించిందన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న పేదవారికి సైతం సంక్షేమ పథకాలు అందినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రజాపాలన ఉద్దేశం నిస్సహాయులకు సాయం చేయటమేనన్నారు. మహా లక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కోసం అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు, సర్పంచ్ మెట్టు వర లక్ష్మి స్వామి ఎంపీటిసి మష్టి సుమలత కనకయ్య, ఉప సర్పచ్ రాజీ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు అక్కం స్వామి, టీపీసీసీ ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, యెన్నం భూపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, అనిల్, సంతోష్, రాములు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.











డాక్టరేట్ పట్టా అందుకున్న కర్రోల్ల దేవయ్య



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన కర్రోల్ల దేవయ్య తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ విద్యలో సమాజ భాగస్వామ్యం అనే అంశంపై పరిశోధన చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. ప్రస్తుతం ఆయన మెదక్ జిల్లా చేగుంట మండలం రెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ విద్యలో సమాజ భాగస్వామ్యం అనే అంశం మీద డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆచార్య చంద్రకళ ఆధ్వర్యంలో పరిశోధన చేసి, పరిశోధన పత్రం సమర్పించినట్లు తెలిపారు. 28న జరిగిన స్నాతకోత్సవంలో యూజీసీ చైర్మన్ ఆచార్య ఎం జగదీష్ కుమార్, విసి సీతారామారావు చేతుల మీదుగా పట్టా అందుకున్నట్లు తెలిపారు. సమాచార సేకరణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. పరిశోధన పత్రం సమర్పణలో తనకు మార్గదర్శనం చేసిన డా.పడాల లక్ష్మణ్ కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. దేవయ్యను నర్సాపూర్ ఉద్యోగులు, విద్యార్థులు, మిత్రులు అభినందించారు.

మల్లన్న కల్యాణానికి పటిష్ట బందోబస్తు

అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాసరావు



నవతెలంగాణ-కొముురవెల్లి

మల్లన్న కల్యాణానికి పటిష్ట బందోబస్తు కల్పిస్తామని అడిషనల్ డిసిపి అందే శ్రీనివాసరావు అన్నారు. జనవరి 7న నిర్వహించే కల్యాణ మహోత్సవంలో భాగంగా మల్లన్న కల్యాణ మండపం తదితర ప్రాంతాలతో పాటు పార్కింగ్, విఐపి సాధారణ దర్శన ప్రవేశాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం సందర్భంగా భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పార్కింగ్ ప్రదేశాలు వీఐపీ దర్శనాల గురించి పోలీస్ అధికారులకు సూచనలు సలహాలు చేశారు. టెంపుల్ ఆవరణ కల్యాణోత్సవం చేరిగే తోటబావి సమీపంలో అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కల్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి ప్రసన్నకుమార్, సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి, కొమరవెల్లి ఎస్ఐ నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్దాం



నవతెలంగాణ-దౌల్తాబాద్

ప్రజా పరిపాలన ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులతో కలిసి గ్రామాల్లో అందుబాటులో ఉండాలని మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి అన్నారు. ప్రతి గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా పరిపాలన కార్యక్రమంలో అధికారులతో కలిసి భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకునే ప్రజలకు ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మంచి సుపరిపాలన అందించేందుకు మొదటిసారిగా ప్రవేశపెట్టిన ప్రజా పరిపాలన కార్యక్రమాలను మండలంలోని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలన్నారు.

గర్భవతి కోటగిరి పూజకు రక్తదానం



నవతెలంగాణ-గజ్వేల్

మండలంలోని షేర్‌పల్లి గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి కర్ణాకర్ స్థానిక పీవీ నరసింహారావు బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. ములుగు మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన గర్భవతి కోటగిరి పూజకు ఓ నెగిటివ్ రక్తం అవసరం ఉందని తెలుసుకున్న కర్ణాకర్ ఓ నెగిటివ్ రక్తాన్ని అందించారు. ఇప్పటివరకు 16 సార్లు రక్తదానం చేసినట్లు ఆర్ఎంపి కర్ణాకర్ తెలిపారు. పీవీ నరసింహారావు బ్లడ్ బ్యాంకులోనే 11వసారి రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు. రక్తదానం చేసిన కర్ణాకర్‌ను పలువురు అభినందించారు.

జాలపల్లిలో ప్రజా పాలన గ్రామసభ



నవతెలంగాణ-మద్దూరు

దూళ్మిట మండలంలోని జాలపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించినట్లు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మి సాగర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం ప్రజాపాలనలో 180 దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, ఉపసర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ - రాయపోల్

కార్యకర్తలను కాంగ్రెస్ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, ఎవరు కూడా ధైర్యపడవద్దని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కష్టసుఖాలలో ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో కార్యకర్తలు అందరిని కాపాడుకునే బాధ్యత నాదే అన్నారు. అనాజిపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కరుణాకర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించారు. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడే వరకు చికిత్స తీసుకోవాలని, వైద్యుల సలహాల మేరకు విశ్రాంతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి కృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్, ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు దుర్గాప్రసాద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పట్నం యాదగిరి, నాయకులు లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రోగ్రాం నోడల్ అధికారి, ఎస్బిఐ మేనేజర్ వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వెంకటేశంల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి ప్రయోజనాలు ప్రజలకు తెలియజేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా ప్రతి గ్రామానికి తెలియజేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 27న బస్వాపూర్ గ్రామం నుండి ప్రారంభమై పోరెడ్డిపల్లి, ఆరెపల్లి, నాగసముద్రాల, బత్తులవానిపల్లి, సముద్రాల గ్రామంతో పూర్తికానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తోట భాగ్యలక్ష్మి ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి నరేష్,

వార్డు సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ సిబ్బంది సబ్ సెంటర్ సూపర్ వైజర్ వేంకటేశ్వర్లు, అనూష, ఆరోగ్యశ్రీ రేణ, ఏఎన్ఎం ఎలీషా, సునీత, మౌనిక, తపాలా సిబ్బంది దర్గరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం,గ్రామస్తులు బీంరెడ్డి లక్ష్మారెడ్డి, కంది రాజిరెడ్డి, పల్లె జగ్గారెడ్డి, లక్ష్మారెడ్డి, దానవేని సంపత్, ఆశ వర్కర్స్ పిడిశెట్టి తార, అంజలి, వసంత, జ్యోతి, పుష్ప, లావణ్య, కారోభార్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.